# అధ్యాయము 17

# రక్తము యొక్క పవిత్రత

లేఖనభాగములో రెండవ పెద్ద భాగమును లేవీయకాండము 17 ప్రారంభిస్తుంది, పుస్తకము యొక్క చివరి వరకు అదే కొనసాగుతుంది. మొదటి భాగము పవిత్రతకు మార్గమును గూర్చి చర్చిస్తుంది; రెండవ భాగము పవిత్రమైన మార్గమును గూర్చి చర్చిస్తుంది.[1] 1 నుండి 16వ అధ్యాయాల వరకు ఉన్న దేవుని ఆజ్ఞలు ఇశ్రాయేలీయులు ప్రత్యేకముగా బలులు మరియు ఆచార పవిత్రత ద్వారా పరిశుద్ధ జనముగా ఎలా అవ్వగలరో అనుదానిని గూర్చి వారికి తెలియజేసినాయి. 17 నుండి 27వ అధ్యాయాలలో కనబడుతున్న దేవుని యొక్క సూచనలు అనునవి దేవుని ప్రజలు మంచి ప్రవర్తన మరియు నైతిక జీవనము కలిగి ఆయన ఆజ్ఞలకు విధేయత చూపుతూ పరిశుద్ధ జనముగా ఎలా జీవించాలో చూపుచున్నాయి.[2]

ఈ భాగము యొక్క మొదటి అధ్యాయము రక్తమును గూర్చి మాట్లాడుతుంది. దీనిలో ఈ చిరస్మరణీయ ప్రకటన కనుగొనబడింది: “రక్తము దేహమునకు ప్రాణము” (17:11). బలిపశువు యొక్క రక్తమే ఇశ్రాయేలీయుల ప్రాయశ్చిత్తానికి దారితీస్తుంది, మరియు అది ఇశ్రాయేలు “పరిశుద్ధమైన జనము”గా మారుటకు భాద్యత వహిస్తుంది. ఇశ్రాయేలీయులకు ఇవ్వబడిన మొదటి నియమాలు దేవుని యొక్క ప్రజలు పరిశుద్ధముగా ఉండుటకు సహాయపడేలా ఉన్నవి రక్తమునకు సంబంధించిన నియమాలు.

ఈ నియమాలు పరిశుభ్రమైన జంతువుల యొక్క మరణమునకు సంబంధించినవి (బలి అర్పణలకు ఉపయోగించబడేవి) మరియు అడవి జంతువులు (ఇవి ఇశ్రాయేలీయులు తినేవే కాని బాలి అర్పణలకు ఉపయోగించేవి కాదు). జంతువులు వాటి రక్తాన్ని చిందించుట లేదా మరణించుటను గూర్చిన మూడు విధానాలను 17వ అధ్యాయము తెలియజేస్తుంది: (1) అవి బలియాగము కొరకు వధించబడవచ్చు లేదా ఆహారముగా ఉపయోగించబడవచ్చు, (2) అవి వేటాడబడి చంపబడవచ్చు, లేదా (3) అవి వేరే ఇతర కారణాల వలన మరణించవచ్చు. జంతువుల యొక్క బలిఅర్పణ యొక్క నియమాలకు సంబంధించిన నియమాలలో మూలమైనది ప్రజలు ఏ జంతువు యొక్క రక్తమును తినకూడదు అను నియమం, ఎందుకంటే “రక్తము దేహమునకు ప్రాణము” (17:11).

## పరిచయము (17:1, 2)

**[1]మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను. [2]నీవు అహరోనుతోను అతని**

**కుమారులతోను ఇశ్రాయేలీయులందరితోను ఈలాగు చెప్పుము ఇది యెహోవా ఆజ్ఞాపించిన మాట . . .**

నియమాలు అనునవి వాటి యొక్క మూలాల యొక్క నిర్ధారణ పరిచయం చేయబడేవి.

**వచనములు 1, 2.** క్రింద తెలుపబడే నియమాలు **దేవుని** ద్వారా **మోషేకు** ఇవ్వబడినవి అని లేఖనాలు తెలియజేయుచున్నాయి. అతడు తరువాత **అహరోనుతోను అతని కుమారులతోను** (ఇశ్రాయేలీయుల యొక్క యాజకులు) మరియు **ఇశ్రాయేలీయులందరితోను చెప్పాలి.** ఇవి యాజకులు పాటించవలసిన నియామాలు మాత్రమే కాదు; అవి అందరికి తెలియజేయబడాలి మరియు ప్రజలందరు వీటిని పాటించాలి. అవి ప్రతి ఇశ్రాయేలీయుని వ్యక్తిగత ప్రవర్తనను మలచుటకు ఉద్దేశించబడినవి.

## బలిఅర్పణగా దేశీయ జంతువులను వధించుట (17:3-9)

**[3-4]ఇశ్రాయేలీయుల కుటుంబములలో యెహోవా మందిరము ఎదుట యెహోవాకు అర్పణము అర్పించుటకు పూనుకొను వాడు అది ఎద్దేగాని గొఱ్ఱయేగాని మేకయేగాని ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమునొద్దకు దానిని ముందు తేక పాళెములో వధించినను పాళెమునకు వెలుపల వధించినను ఆ మనుష్యుడు తన ప్రజలలో నుండి కొట్టివేయబడును; [5]వాడు రక్తమును ఒలికించిన వాడు; ఇశ్రాయేలీయులు బయట వధించుచున్న బలి పశువులను ఇక బయట వధింపక యెహోవా పేరట యాజకునియొద్దకు ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమునకే తీసికొని వచ్చి సమాధాన బలిగా అర్పించునట్లు ఆ మనుష్యుడు జనులలోనుండి కొట్టి వేయబడవలెను. [6]యెహోవాకు ఇంపైన సువాసన గలుగునట్లు యాజకుడు ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారము నొద్దనున్న యెహోవా బలిపీఠముమీద వాటి రక్తమును ప్రోక్షించి వాటి క్రొవ్వును దహింపవలెను. [7]వారు వ్యభిచారులై అనుసరించుచు వచ్చిన దయ్యముల పేరట వధించినట్లు ఇకమీదట తమ బలిపశువులను వధింపరాదు. ఇది వారి తర తరములకు వారికి నిత్యమైన కట్టడ. [8-9]మరియు నీవు వారితో ఇట్లనుము ఇశ్రాయేలీయుల కుటుంబములలోగాని మీలో నివసించు పరదేశులలో గాని ఒకడు దహనబలినైనను వేరొక యే బలినైనను యెహోవాకు అర్పింప నుద్దేశముగలవాడై ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమునొద్దకు తీసికొని రానియెడల ఆ మనుష్యుడు జనులలోనుండి కొట్టివేయబడును.**

"రక్తము" అనునది ఈ అధ్యాయము యొక్క సాధారణమైన విషయం. దాని నియమాలు మనుష్యుని యొక్క రక్తమును చిందించుటను గూర్చి కాదు, కాని జంతువుల యొక్క రక్తమును చిందించుట లేదా వాటి మరణమునకు సంబంధించినది, అది అలాంటి ఉద్దేశము కలిగి ఉంది. లేఖనము మొదటిగా దేశీయ జంతువులను వధించుటను గూర్చి వివరిస్తుంది.

**వచనములు 3, 4.** NASBలో, 17:3, 4 **గుడారము** వద్ద తప్ప మరి ఏ

ఇశ్రాయేలీయుడు ఆహారము కొరకు గాని లేదా బలిఅర్పణ కొరకు గాని ఏ జంతువును చంపకూడదు అని చెప్పినట్లు అనిపిస్తుంది. బలియాగము చేయకుండా ఆహారము కొరకు జంతువును చంపుట అనునది నిషిద్ధమైనది. ఇశ్రాయేలీయులు బహుశా అరుదుగా మాంసాన్ని తినేవారని మనస్సులో ఉంచుకున్నప్పుడు అలాంటి అర్థం సాధ్యపడుతుంది ఎందుకంటే వారు తినడానికి మన్నా కలిగి మరియు రోజు జంతువులను తినుట అనునది చాలా విలువైననదిగా ఉండేది.

ఇదే విషయమైతే, ఈ లేఖనభాగము ద్వితీయోపదేశకాండము 12:15, 20, 21లో ఉన్న ప్రకటనకు విరుద్ధంగా ఉంటుంది. అక్కడ ఉన్న ఆజ్ఞలు ఇశ్రాయేలీయులు ఎక్కడ మరియు ఎప్పుడు కావలిస్తే అప్పుడు సాధారణ భోజనానికి జంతువులను చంపి మరియు తినడానికి అనుమతించాయి. అయినప్పటికీ, ఆ సందర్భంలో ఇతర వచనాలు అప్పటికీ దేవునికి బలి అర్పించుటకు ఒక కేంద్ర స్థానముగా పవిత్ర స్థలమునకు పరిమితం చేసాయి:

> నేను మికాజ్ఞాపించు సమస్తమును, అనగా మీ దహన బలులను మీ బలులను మీ దశమ భాగములను ప్రతిష్ఠితములుగా మీరు చేయు నైవేద్యములను మీరు యెహోవాకు మ్రొక్కుకొను మీ శ్రేష్ఠమైన మ్రొక్కు బళ్లను మీ దేవుడైన యెహోవా తన నామమునకు నివాసస్థానముగా ఏర్పరచుకొను స్థలమునకే మీరు తీసికొని రావలెను . . . నీవు చూచిన ప్రతి స్థలమున నీ దహనబలులను అర్పింపకూడదు సుమీ. యెహోవా నీ గోత్రములలో ఒకదానియందు ఏర్పరచుకొను స్థలముననే నీ దహనబలులను అర్పించి నేను మీకా జ్ఞాపించుచున్న సమస్తమును అక్కడనే జరిగింపవలెను (ద్వితీ. 12:11-14).

బహుశా ద్వితీయోపదేశకాండము 12:15, 20, 21, ఇశ్రాయేలీయులు సాధారణ భోజనం కొరకు జంతువులను చంపుటకు మరియు తినుటకు అనుమతించక మునుపు నియమమునకు దేవుని యొక్క సవరణను ప్రతిబింబిస్తుంది. ఈ మార్పు ఇశ్రాయేలీయులు త్వరలో వాగ్దాన దేశములోనికి ప్రవేశించినప్పుడు అయిఉండవచ్చు.[3]

రెండు భాగాలలో స్పష్టమైన వ్యత్యాసం కొరకు మరొక సాధ్యమైన వివరణ హీబ్రూ పదం שָׁחַט (*షచాట్*), 3వ వచనములో ఇది **వధించుట** అని అనువదించబడింది, "బలి అర్పించుటకు జంతువులను చంపడానికి ఆచరణాత్మకంగా ఎల్లప్పుడూ ఉపయోగిస్తారు."[4] 3 మరియు 4 వచనాలు NIVలో ఈ క్రింది విధముగా ఉన్నాయి:

> "ఇశ్రాయేలీయుల కుటుంబములలో యెహోవా మందిరము ఎదుట యెహోవాకు *అర్పణము అర్పించుటకు* పూనుకొను వాడు అది ఎద్దేగాని గొఱ్ఱయేగాని మేకయేగాని ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమునొద్దకు దానిని ముందు తేక పాళెములో వధించినను పాళెమునకు వెలుపల వధించినను ఆ మనుష్యుడు తన ప్రజలలో నుండి కొట్టివేయబడును" (వక్కాణము చేర్చబడినది).

ఈ అనువాదము సరియైనదైతే, ఈ వాక్యభాగము కేవలం ఒక జంతువును గుడారము నందు మినహాయించి మరి ఎక్కడైనా బలి అర్పించువాడు దోషి అవుతాడు అని తెలియజేస్తుంది.

ఏ సందర్భములోనైనా, గుడారము యొద్ద బలులను అర్పించుటపై కేంద్రీకరించుటయే ఈ నియమం యొక్క ముఖ్యమైన ఉద్దేశంగా కనబడుతుంది. ఎవరైనా ఈ నియమానికి అవిధేయులైతే, అతని చర్య **రక్తాపరాధంగా పరిగణించబడుతుంది**, మరియు అతడు **తన ప్రజలలో నుండి కొట్టివేయబడును**.

ఒక మనిషి తప్పుగా వేరొక మనిషిని హతమార్చుట ద్వారా వచ్చిన నేరాన్ని సూచించుటకు “రక్తాపరాధము” అనునది సాధారణంగా ఉపయోగపడుతుంది. ఈ దృష్టాంతములో యెహోవా యొక్క ఆజ్ఞకు అవిధేయత చూపుట యొక్క గాంభీర్యతను నొక్కి చెప్పుటకు ఈ బలమైన వ్యక్తీకరణను ఉపయోగిస్తారు. పాళెము వెలుపల ఒక జంతువుని వధించి మరియు బలి అర్పిస్తే, అది తప్పుగా మానవుని చంపినంత చెడ్డ విషయం.

“కొట్టివేయబడుట” అనుదానికి అర్థము అస్పష్టముగా ఉన్నది. “కొట్టివేయబడుట” అనగా అర్థము ఏమిటి అను దానిపై సందేహాత్మకమైనది. ఇది సంతానము యొక్క ఒక క్రమములోనుండి తొలగింపును సూచిస్తుంది. మరొక అభిప్రాయం ఏమిటంటే అది సమాజము నుండి బహిష్కరణను సూచిస్తుంది. మూడవ అవకాశం ఏమిటంటే అది దేవుడు తానే స్వయంగా అమలు చేసే మరణ శిక్షను సూచిస్తుంది. దాదాపుగా ఈ చివరి ఎంపికయే సరైనది.

**వచనము 5.** ఈ వచనము యొక్క మొదటి భాగములో ఉన్న **కారణం ఎందుకనగా** అను ఈ వాక్యాంగము అస్పష్టమైనది. హెబ్రీలో “ఆ క్రమంలో” అని ఉన్నది, అది జంతువుని వధించుట వలన ప్రజలు కొట్టివేబడుదురు అని సూచిస్తున్నది గాని గుడారము యొద్ద దానిని అర్పించకపోవుట (వచనములు 3 మరియు 4) అనునది ఇశ్రాయేలీయులు తమ జంతువులను గుడారము యొద్దకు తెచ్చి అక్కడ అర్పింపవలెను అని బోధించుటకు ఉద్దేశింపబడినది.

ఇశ్రాయేలీయులు **బయట ప్రాంతంలో** తమ బలులను అర్పించకుండా నివారించుటకు ఇక్కడ స్పష్టముగా నియమాలు ఇయ్యబడినవి. ఎందుకు? ఇటీవల సంపూర్తి చేయబడిన గుడారములో దేవుడు వారి ఆరాధనను కేంద్రీకరించుటకు మాత్రమే ఇష్టపడలేదు, గాని వారి ఆరాధన విగ్రహారాధనలోకి క్షీణించకుండా ఉండులాగున ఆయన జాగ్రత్తపడడం కూడా జరిగినది. వారు తమ బంధువుల నుండి దూరంగా ఉన్నప్పుడు, వారు గుడారము యొద్ద వారి బలులు అర్పించుటకన్నా వారి శోధన ఎక్కువైయుంటుంది. అది లేఖనంలో పేర్కొనబడనప్పటికీ, “బయట ప్రాంతాలలో” వారు వారి బలులను అర్పించినప్పుడు, యాజకులు తమ వాటాను కోల్పోయియుంటారు. అలాంటి బలుల నుండి వచ్చు మాంసము అనునది యాజక సమూహమునకు మద్దతునిచ్చుటకు దయచేయబడిన ప్రాముఖ్యమైన భాగము.

ఇశ్రాయేలీయులు తమ బలులను **ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారమునొద్దనున్న**, **యెహోవా యొద్దకు** తేవలెను, వారు తమ స్వంత **సమాధాన బలులు** అర్పించుటకు వారు బాధ్యులైయున్నారు (3:2).

**వచనము 6.** సమాధాన బలి యొక్క **రక్తమును యాజకుడు బలిపీఠముమీద ప్రోక్షించవలెను** మరియు అప్పుడు దాని క్రొవ్వును అక్కడ దహింపవలెను. అయితే, మాంసమును యాజకులు (వారి కుటుంబములు) మరియు అర్పించువాడు

(అదేవిధంగా తన కుటుంబము మరియు స్నేహితులు) పంచుకొనవలెను.

**వచనము 7.** గుడారము యొద్ద చేసిన ఈ అర్పణలు **మేక దయ్యములకు** చేసిన ఏ అర్పణల స్థానమునైనను తీసుకొనవలెను. బహుశా "బయట" (17:5) మేక దయ్యములకు అర్పణలు చేయుట ద్వారా ఇశ్రాయేలీయులు **వ్యభిచార పాత్ర** పోషించారు అనునది సూత్రమైయున్నది.

పాతనిబంధనలో ఇశ్రాయేలీయులు చేసిన విగ్రహారాధన తరచూ "వ్యభిచారం"గా చెప్పబడినది. దీని భావమేమనగా, ఒక విధంగా, దానితో నిబంధన చేసుకొనుట ద్వారా యెహోవా ఇశ్రాయేలును భార్యగా తీసుకొనెను. అది ఇతర దేవతల వెనుక వెళ్ళినప్పుడు, అది ఇతర ప్రేమికుల వెనుక వెళ్లి జారత్వము చేసినట్లు, మరియు "వ్యభిచార పాత్ర పోషించినట్లు" ఉన్నది. హోషేయ పుస్తకంలో ఈ రూపకం ఒక ముఖ్యమైన అంశం.

"మేక దయ్యములకు" బదులుగా, ఇతర అనువాదములు "దయ్యములు" (NKJV), "మేక విగ్రహాలు" (NIV), మరియు "వనదేవతలు" (RSV) అనువాటిని కలిగియున్నవి. Clyde M. Woods ఇలా వ్యాఖ్యానించారు,

> "వనదేవత" అను పదము *seirim* అను పదము నుండి అనువదించబడినది సాధారనముగా "మేకలు" అని దాని అర్థము కాని ఇది ఎడారి ప్రదేశాలలో నివసించు ప్రజలు నమ్మిన ఒక దయ్యమును కూడా సూచిస్తుంది. [యెషయా 13:21; 34:14; 2 దిన. 11:15.] ఇశ్రాయేలీయులు బహుశా వాటి ప్రభావాల నుండి అధిగమించడానికి ప్రయత్నిస్తూ ఈ "వన దయ్యములకు" బలులు అర్పించుటకు ప్రేరేపించబడ్డారు.[5]

దయ్యములకు చేసిన అర్పణలను గురించిన ఈ సూచన పాఠకునికి ఆశ్చర్యాన్ని కలిగించవచ్చు, విగ్రహాలను పూజించడం ద్వారా ఇశ్రాయేలీయులు చేసిన పాపమును గూర్చి లేవీయకాండము ఇప్పటి వరకు మాట్లాడలేదు. అయితే, ఇశ్రాయేలీయులు బంగారు దూడను ఆరాధించడం (నిర్గమ. 32) ఈ నియమాలు ఇచ్చుటకు కొన్ని నెలల ముందే జరిగింది. ఇశ్రాయేలీయులు **వారి తరాలు అంతటా** ఎన్నడూ లేదా ఆయన మరియు ఆయన ప్రజలమధ్య ఒడంబడిక అమలులో ఉన్నంతవరకూ విగ్రహాలను పూజించలేదు అని ఇక్కడ దేవుని యొక్క ధర్మశాస్త్రము స్పష్టము చేస్తుంది.

**వచనములు 8, 9.** ఈ వాక్యభాగములోని చివరి రెండు వచనములు మునుపు చెప్పబడిన సత్యమును ఒక్కాణించి మాట్లాడుతుంది. ఎవడైనను అర్పణను అర్పించునప్పుడు దానిని **ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారము నొద్దకు తీసుకొని రానియెడల** మరియు దానిని **యెహోవాకు** అర్పించనియెడల ఆ మనుష్యుడు **జనులలోనుండి కొట్టివేయబడును.**

ఆసక్తికరమైన విషయమేమనగా, ధర్మశాస్త్రము దాని యొక్క నియమాలను పుట్టుకతో జన్మించిన ఇశ్రాయేలీయులకు మాత్రమే వర్తించడం కాదుగానీ, **వారిలో నివసించు పరదేశులకు** కూడా వర్తిస్తుంది (17:10, 12, 13, 15 చూడండి). ఈ వ్యక్తీకరణము పాఠకులకు జ్ఞాపకము చేయునదేమనగా, ఐగుప్తు నుండి వెళ్లునప్పుడు, "అనేకులైన అన్యజనుల సమూహము" (ఇశ్రాయేలీయులు కానివారు) ఇశ్రాయేలీయులతో కూడా వెళ్లిరి (నిర్గమ. 12:38). ఈ సందర్భములో

ఉపయోగించబడిన "పరదేశులు" అను పదము ఇశ్రాయేలీయులకు నిషేధించబడిన విషయములను వీరు చేయుటకు పూనుకొనినట్లు సూచిస్తుంది. ఇక్కడ సూచించబడిన ఆంక్షలు ఇశ్రాయేలీయులను దారి తప్పించకుండా వారిని నిరోధించడానికి ఉపయోగించబడెను.

మోషే ధర్మశాస్త్రములో, ఈ "పరదేశులను" సరైన పద్ధతిలో చూడాలని దేవుడు ఆశపడెను. ఉదాహరణకు, "మీ మధ్య నివసించు పరదేశిని మీలో పుట్టినవానివలె ఎంచవలెను, నిన్నువలె వానిని ప్రేమింపవలెను, ఐగుప్తుదేశములో మీరు పరదేశులై యుంటిరి" అని ఆయన చెప్పెను (19:34).

ఈ "పరదేశులు" లేదా "విదేశీయులు" ఇశ్రాయేలు పౌరులుగా పరిగణించబడుటకు వెల చెల్లించిరి: ఇశ్రాయేలీయుల కియ్యబడిన నియమాలలో కొన్నింటికి వీరు బాధ్యులు. వారు ఏ మతమునకు చెందినవారైన, వారు ఇశ్రాయేలీయులవలె, యెహోవాకు బలులను కేవలము ప్రత్యక్ష గుడారములోనే తప్ప మరి ఎక్కడను అర్పించకూడదని హెచ్చరించబడెను. బహుశా, వారు "మేక దయ్యాలకు" లేదా ఇతర అబద్ధ దేవుళ్లకు అర్పణను అర్పించుటకు అనుమతించబడలేదు. అలా చేసిన వారికి ఇశ్రాయేలీయులకు వర్తించిన శిక్షకు పాత్రులగుదురు. ఇశ్రాయేలులో నివసించుటకు ఇష్టపడిన పరదేశి ఇశ్రాయేలీయుల ద్వార ఆశీర్వదించబడతాడు; కాని ఈ నియమాలలో ఒక్కదానినైనను తృణీకరించిన యెడల, అదే నియమమును తృణీకరించిన ఇశ్రాయేలీయుడికి వచ్చిన శిక్షనే ఇతడు కూడా పొందుకొంటాడు. ఇశ్రాయేలీయులకు సంబంధించిన నియమాలకు కట్టుబడి ఉన్నంతకాలము ఇశ్రాయేలీయులు కానివారు దేవుని ప్రజల మధ్యను నివసించుటకు ఆహ్వానించబడ్డారు.

## రక్తము భుజించకుండ నిషేధించుట (17:10-12)

**10మరియు ఇశ్రాయేలీయుల కుటుంబములలోనేమి, మీలో నివసించు పరదేశులలోనేమి, ఒకడు దేని రక్తమునుతినినను రక్తము తినువానికి నేను విముఖుడనై జనులలోనుండి వాని కొట్టివేయుదును. 11రక్తము దేహమునకు ప్రాణము. మీనిమిత్తము ప్రాయశ్చిత్తము చేయునట్లు బలిపీఠముమీద పోయుటకై దానిని మీకిచ్చితిని. రక్తము దానిలోనున్న ప్రాణమునుబట్టి ప్రాయశ్చిత్తము చేయును. 12కాబట్టి మీలో ఎవడును రక్తము తినకూడదనియు, మీలో నివసించు ఏ పరదేశియు రక్తము తినకూడదనియు నేను ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించితిని.**

అధ్యాయము 17 కేంద్రములో ఇశ్రాయేలీయులను ఏ విధమైన జంతువు రక్తమును భుజించకుండ నిషేధించు ప్రాముఖ్యమైన నియమము కనుగొనబడుతుంది. ఆది క్రైస్తవ సంఘములో కూడా దేవుని ప్రజలలో ఈ నియమము గొప్ప ప్రాముఖ్యమైనదిగా కొనసాగింది (అపో. 15:29).

**వచనములు 10-12.** ఈ వాక్యభాగము మూడు కారణములను నెరవేర్చుతుంది. మొదట, రక్తమును భుజించుటను గూర్చిన నియమమును ఇది పునరావృతం చేస్తుంది: ఎవడును **రక్తమును తినకూడదు**. అదే నియయము మునుపు

లేవీయకాండము (3:17; 7:26, 27) కనిపిస్తుంది, కాని జలప్రళయము తరువాత దేవుడిచ్చిన నియమములలో ఇది ఉద్భవించెను (ఆది. 9:3, 4). ఈ నియమమును పునరావృతం చేయుటవలన ఇది దేవుని ప్రజల మధ్యన మరియు **ఇశ్రాయేలీయుల కుటుంబములలో** (17:10, 12) నివసించు **పరదేశులకు** కూడా వర్తిస్తుంది.

రెండవదిగా, నిషేధించుటకు గల కారణమును వాక్యభాగం తెలియజేస్తుంది. ఒకడు రక్తమును భుజించకూడదు ఎందుకనగా **రక్తము దేహమునకు ప్రాణము**[6]. ఈ ప్రాచీన మాటలు రక్తము జీవమునకు ప్రాముఖ్యమన్న విజ్ఞాన/వైద్య సత్యమును గుర్తిస్తుంది. ఒకడు కాలును లేదా చేతిని పోగొట్టుకొనినను బ్రదుకగలడు, కాని నరముల ద్వార ప్రవహించు రక్తము లేకుండా ఒక మానవుడు బ్రదుకలేడు. రక్తమును తినకూడదను చెప్పుటకు గల మరొక కారణము ఏదనగా, దేవుడు రక్తమును [వారి] **ప్రాణముల నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయునట్లు బలిపీఠముమీద పోయుటకై దానిని ఇచ్చాడు** (17:11). ఒక జంతువు మరణించునప్పుడు దాని యొక్క రక్తమును చిందిస్తుంది, మరియు దాని మరణము దానిని అర్పించిన వ్యక్తి యొక్క ప్రాయశ్చిత్తము చేయబడుతుంది ఎందుకనగా ఆ వ్యక్తికి బదులుగా ఆ జంతువు మరణించెను. అరాధికుడు పొందవలసిన శిక్షను బలిపశువు పొందుతుంది. ఈ వ్యవస్థ వెనుక సత్యమేదనగా పాపమునకు సరైన శిక్ష మరణము.

మూడవదిగా, నిషేధించబడిన దానియెడల అవిధేయత ప్రదర్శించినట్లైతే శిక్ష అని వాక్యము చెప్తుంది. రక్తము తినువానిని గూర్చి, దేవుడు ఇలా చెప్పాడు, . . . **ఒకడు దేని రక్తమునుతినినను రక్తము తినువానికి నేను విముఖుడనై జను లలోనుండి వాని కొట్టివేయుదును** (17:10). ఎవడైనను ఈ నియమమును పాటించనియెడల వాడు ఏమి చేయాలో నియమములో చెప్పబడలేదు. కాని, రక్తమును తినిన వాని శిక్షను దేవుడు చూచుకొంటాడు అని చెప్తుంది! ఈ సందర్భములో "జనులలో నుండి వాని కొట్టివేయుదును" అనగా మరణ శిక్ష. "నీవు ఈ నియమమును పాటించకపోతే, దేవుడు తానే స్వయంగా ఇచ్చె మరణ శిక్షకు నీవు పాత్రుడవగుదువు. నీవు రక్తమును తింటే, నీ జీవిత రక్తమును నీవు విడిచిపెట్టుచున్నట్లే" అనిన సందేశమును ఇస్తుంది.

## వేటగాడు చేత అడవి జంతువులు చంపబడుట (17:13, 14)

**13మరియు ఇశ్రాయేలీయులలోనేగాని మీలో నివసించు పరదేశులలోనేగాని ఒకడు తినదగిన మృగమునైనను పక్షినైనను వేటాడి పట్టినయెడల వాడు దాని రక్తమును ఒలికించి మంటితో కప్పవలెను; ఏలయనగా అది సమస్త దేహములకు ప్రాణాధారము; 14దానిరక్తము దాని ప్రాణమున కాధారము. కాబట్టి మీరు ఏ దేహరక్తమును తినకూడదు. వాటి రక్తము సర్వ దేహములకు ప్రాణా ధారము; దానిని తిను ప్రతివాడు మరణశిక్ష నొందునని నేను ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించితిని.**

దేవుని యొక్క అంశము ఇక్కడ బలిగా అర్పించబడవలసిన జంతువుల నుండి అడవి (శుద్ధీకరించబడబోవుచున్న) మృగములవైపు మరలెను. రక్తమును గూర్చిన శ్రద్ధ కొనసాగుతుంది.

**వచనములు 13, 14.** బలి కొరకు ఉపయోగించబడని అడవి మృగముల **రక్తము** గూర్చి ఇశ్రాయేలీయులు ఆలోచన చేస్తారు అని దేవుడు ముందుగానే గ్రహించాడు. బహుశా, వారు ఈ విధముగా అడగవచ్చు, "మేము జింకను చంపి, తినినట్లైతే, దాని రక్తమును మేము తినవచ్చునా?" ఇలాంటి ప్రశ్న న్యాయబద్ధంగా ఉండవచ్చునేమో ఎందుకనగా పవిత్రమైన ప్రాణుల జాబితాలో అడవి మృగములు మరియు పక్షులను కూడా చేర్చబడియుండవచ్చు (ద్వితీయోపదేశకాండము 14:5).[7]

ప్రశ్నకు సమాధానం ఏమనగా పవిత్రమైన పెంపుడు జంతువులకు అనువర్తించబడిన నియమములే పవిత్రమైన అడవి మృగములకు కూడా వర్తిస్తాయి: వాటి యొక్క రక్తమును తినకూడదు. ఇశ్రాయేలీయుడు ఒక జింకనుగాని లేదా లేడిని చంపినట్లైతే, ఆ జంతువు యొక్క మాంసమును అతడు తినవచ్చును, కాని రక్తమును మాత్రం తినకూడదు. రక్తమును ఒలికించి **మంటితో** కప్పవలెను.[8] మృగజంతువుల యొక్క రక్తమును తినుటను వ్యతిరేకించిన నియమమునకు కారణం, పెంపుడు జంతువు రక్తమును తినుటను వ్యక్తిరేకించిన నియమమునకు కారణము కూడా ఒక్కటే: ఎందుకనగా **అది సమస్త దేహములకు** [పెంపుడుదైనా లేదా అడవిదైనా] **ప్రాణాధారము; మరియు దానిని తిను ప్రతివాడు** [ఇశ్రాయేలీయుడైనా లేదా పరదేశియైనా] **మరణశిక్ష నొందును.**

## ఇతర కారణముల వలన మరణించిన జంతువులు (17:15, 16)

**[15]మరియు కళే బరమునైనను చీల్చబడిన దానినైనను తిను ప్రతివాడు దేశ మందు పుట్టినవాడేమి పరదేశియేమి వాడు తన బట్టలను ఉదుకుకొని నీళ్లతో దేహమును కడుగుకొని సాయం కాలమువరకు అపవిత్రుడగును. తరువాత పవిత్రుడగును. [16]అయితే వాడు వాటిని ఉదుకుకొనకయు తన దేహమును కడుగుకొనకయు ఉండినయెడల వాడు తన దోషశిక్షను భరించును.**

అధ్యాయములో చర్చించబడిన చివరి విభాగము మునుపు చెప్పబడిన కారణముల కంటే మిగతా కారణములవలన మరణించిన పవిత్ర జంతువులు (అడవివైన లేదా పెంపుడువైన).

**వచనములు 15, 16.** అధ్యాయము చివర్లో చెప్పబడిన నిషేధము **కళేబరమును** గూర్చి లేదా **చీల్చబడిన** దానిని గూర్చి చెప్పబడుతుంది. కళేబరమును ముట్టువాడు లేదా తినువాడు అపవిత్రుడగును (11:39, 40) లేవీయకాండము నియమాలలో మునుపు చెప్పబడెను. తదుపరి, అలాంటి జంతువును పరదేశికి ఇయ్యవచ్చును (ద్వితీయోపదేశకాండము 14:21) అని ధర్మశాస్త్రము సూచిస్తుంది.

బహుశా, అధ్యాయము 17 సందర్భములోని చిత్రములో, అలాంటి జంతువు యొక్క మాంసమును తినినవాడు దానిని గుర్తించకుండా లేదా అవసరతలో చేసియుంటాడు. అలా చేయుటద్వార, అతడు అపవిత్రుడగును. మరలా పవిత్రుడగుటకు, అతడు **తన బట్టలను ఉదుకుకొని నీళ్లతో దేహమును కడుగుకొని సాయంకాలమువరకు అపవిత్రుడగును.** ఈ శాసనం ప్రత్యేకముగా

వివరించుచున్నదేమనగా ఇది పరదేశులకు మరియు దేశమందు పుట్టినవాడికి వర్తిస్తుంది మరియు అపవిత్రుడైనవాడెవడైనా నియమాలను పాటించనియెడల వాడు **తన దోషశిక్షను భరించును.**[9] మరోమాటల్లో, అపవిత్రుడైనవాడు పొందుకొను శిక్షను అతడు కూడా పొందుకొనును.

బలులను మరియు రక్తమును గూర్చిన చర్చ అకస్మాత్తుగా ముగుస్తుంది, మరియు అధ్యాయము 18లో క్రొత్త అంశమును మొదలౌతుంది.

## అన్వయము

### మాంసమును తినుట (అధ్యా. 17)

నేడు కొంతమంది మాంసమును తినరు; వారు "శాకాహారులు." వారి కారణములు వివిధ రకాలుగా ఉంటాయి; కొంతమంది పర్యావరణ కారణములవలన మాంసమును తినరు; మాంసమునకు దూరముగా ఉండడం శారీరకంగా మరియు మానసికంగా ఉత్తమమైనదని అందరి నమ్మకం.

ఈ అంశముపై బైబిల్ ఏమైనా చెప్తుందా? అవును, మాంసమును తినుటను బైబిల్ ఆమోదిస్తుంది. జలప్రళయం తరువాత, "ప్రాణముగల సమస్త చరములు మీకు ఆహారమగును; పచ్చని కూర మొక్కల నిచ్చినట్లు వాటిని మీకిచ్చియున్నాను" (ఆది. 9:3) అని దేవుడు నోవాహు కుటుంబముతో చెప్పెను. స్పష్టంగా, జంతువులను వధించి తినుటను మోషే ధర్మశాస్త్రము ఆమోదిస్తుంది. క్రైస్తవులు మాంసమును తినవచ్చునని క్రొత్త నిబంధన చూపిస్తుంది (అపొ. 10:9-16; రోమా. 14:2, 3). యేసు తన శిష్యులతో కలసి చేపలను తినెను (లూకా 24:41-43; యోహాను 21:9-14). బైబిల్ ప్రకారముగా, మాంసమును తినుట తప్పు కాదు; కాని మాంసమును *తినకూడదని* నిర్ణయించుకొనుటలో కూడా తప్పు లేదు.

అయితే, మానవునికి మరియు జంతువులకు మధ్య తేడా ఏమియు లేదు గనుక జంతువును చంపితే మానవుడిని చంపినట్లే అను ఆలోచన బైబిల్ ప్రకారంగా వ్యతిరేకం. దేవుడు మానవుడిని ఆయన పోలికలో చేసెను అని బైబిల్ చెప్తుంది (ఆది. 1:27), కాని జంతువులు దేవుని పోలికలో చేయబడినవని చెప్పబడలేదు. జంతువులతో సహా మానవుడు సృష్టి అంతటికి బాధ్యతవహించువాడు. జంతువుల యెడల అతడు కనికరముగా ప్రవర్తించాలి, కాని వాటిని చంపి తినుటను అతడు అనుమతిని పొందాడు. ధర్మశాస్త్రము ప్రకారముగా, ఒకడు మరొక వ్యక్తిని దొంగిలిస్తే (అపహరిస్తే), అతడు ఆ వ్యక్తిని బానిసగా ఉంచుకొన్ననూ లేదా అమ్మివేసినను, శిక్ష మరణమే (నిర్గమ. 21:16). ఒకడు మరొకని జంతువును దొంగిలించి, వధించి లేదా అమివేసినట్లైతే, వెల చెల్లించవలసిన అవసరత ఉంది - కాని ఆ వెల మరణము కాదు (నిర్గమ. 22:1).

సూచనలు

[1]మోషే లేవీయకాండమును రచించలేదు అని చెప్పు కొంతమంది వ్యాఖ్యానకర్తలు అధ్యాయములు 17 నుండి 26 వరకు “పరిశుద్ధుల నియమము” (Holiness code) అని సూచిస్తారు మరియు పుస్తకములోని ఈ విభాగము దాదాపు మోషే తరువాత ఒక సహస్రాబ్దికి వ్రాయబడిందని చేప్తారు. ఇది పంచగ్రంథములలో తరువాత చేర్చబడిన ఒక ప్రత్యేక డాక్యుమెంట్ అని చెప్పబడిన ఆలోచన “Documentary Hypothesis”లో భాగము. ఈ సిద్ధాంతమును గూర్చిన పూర్తి వివరణ Coy D. Roper, *Exodus*, Truth for Today Commentary (Searcy, Ark.: Resource Publications, 2008), 651-55లో ఇవ్వబడింది. [2]Clyde M. Woods and Justin M. Rogers ఈ విధముగా చెప్పెను, “లేవీయకాండము 1-16 అధ్యాయములను, పరిశుద్ధమైన దేవునిని చేరుకొనుటకుగల వేడుకలుగా పరిశీలిస్తే, అధ్యాయము 17-26వరకు కూడా పరిశుద్ధ దేవుని సహవాసములో కొనసాగించు వాటిగా చూడవచ్చు” (Clyde M. Woods and Justin M. Rogers, *Leviticus-Numbers*, The College Press NIV Commentary [Joplin, Mo.: College Press Publishing Co., 2006], 111). [3]Roy Gane supported this view. (Roy Gane, *Leviticus, Numbers*, The NIV Application Commentary [Grand Rapids, Mich.: Zondervan, 2004], 301-2.) James E. Smith కూడా వాక్యభాగము యొక్క ఈ ఆలోచనను ఈ విధముగా వ్రాస్తూ అంగీకరించాడు, “ప్రత్యక్ష గుడారము వెలుపల ఎటువంటి జంతువు కూడా వధించబడకూడదు . . . మాంసమును అరుదుగా తీసుకొంటూ ప్రతియొక్కరు గుడారమునకు సమీపముగా ఉన్నప్పుడే అలాంటి నియమము సమర్థవంతంగా ఉంటుంది” (James E. Smith, *The Pentateuch*, 2nd ed., Old Testament Survey Series [Joplin, Mo.: College Press Publishing Co., 1993], 383). ఇలాంటి ఆలోచనయే Warren W. Wiersbe, *Be Holy* (Wheaton, Ill.: Victor Books, 1994), 78-79లో కూడా ఇవ్వబడింది. [4]R. Laird Harris, “Leviticus,” in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers*, ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1990), 593. Gordon J. Wenham ఈ విధముగా చెప్పాడు, “ప్రధాన జంతువులను . . . గుడారములో తప్ప వేరే ప్రదేశములో వధించుటను ఈ నియమము నిషేధిస్తుంది” (Gordon J. Wenham, *The Book of Leviticus*, The New International Commentary on the Old Testament [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979], 241). [5]Clyde M. Woods, *Leviticus-Numbers-Deuteronomy*, The Living Way Commentary on the Old Testament, vol. 2 (Shreveport, La.: Lambert Book House, 1974), 43. [6]ఈ అధ్యాయము అంతటిలో “ప్రాణము”గా అనువదించబడిన హెబ్రీ పదము נֶפֶשׁ (నేపెష్), అనగా “ప్రాణము” మరియు “జీవము” అని అర్థం. [7]ద్వితీయోపదేశకాండము 14:11 మరియు 20 ఈ విధముగా చెప్తుంది, ఇశ్రాయేలీయుడు “పవిత్రమైనది ప్రతి పక్షిని తినవచ్చును,” కాని ఏ పక్షులు “పవిత్రమైనవో” ఈ వచనములు తెలుపలేదు. అపవిత్రమైన పక్షుల పెద్ద జాబితాను ఇచ్చుటద్వార (ద్వితీ. 14:12-19), ఏ విధమైన పక్షియైన పవిత్రమైనదే మరియు తినవచ్చును అని సూచిస్తుంది. లేవీయకాండము 11:13-19 కూడా అలాంటిదే. [8]ఈ నియమము చూపించేదేమనగా జంతువు యొక్క రక్తమును తినకుండ ఉండుటకుగల కారణమును వివరిస్తుంది. రక్తము సరిగా హరించని మాంసమును ఈ నియమము నిషేధిస్తుంది. వేటాడిన ఫలితంగా ఒక జంతువు మరణించినట్లైతే, దానిని వ్రేలాడదీసి దాని గొంతుకను కొయ్యాలి (లేదా అలాంటిది ఏదైనా చెయ్యాలి) తద్వారా తినడానికి ముందు రక్తమంతయు హరించిపోతుంది. సరైన పద్ధతిలో వధించబడిన జంతువు మాంసమును యూదులు *kosher* అని పిలుస్తారు, అనగా “పవిత్రమైనది.” [9]“దోషముగా” (עָוֹן, *అవాన్*) అనువదించబడిన హెబ్రీ పదము “అపరాధముగా” కూడా అనువదించబడుతుంది.